W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-1-2026







06

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ

తెలంగాణ రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.



08

# ఇసుక.. మనదే ఇదంతా

భద్రాద్రి బ్యూరో
(అశ్వాపురం)

- ఆపేదెవరంటూ యధేచ్ఛగా అక్రమ రవాణా
- అశ్వాపురం మండలంలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- గోదావరిని.. వాగులను చెరబడుతున్న అక్రమార్కులు
- చింతిరియాల ర్యాంపు వద్ద రేయింబవళ్లు ట్రాక్టర్ల హల్చల్
- దుమ్ము ధూళితో గ్రామస్థుల నరకయాతన

మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ అశ్వాపురం మండలంలో ఇసుకాసురులు రెచ్చిపో తున్నారు. యథేచ్ఛగా ఇసుకదందా సాగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంపై విస్మయం వ్యక్తమవుతోంది. భద్రాద్రి జిల్లాలోని అశ్వాపురం మండలంలో ఇసుక అక్రమ రవాణా పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. అశ్వాపురం మండలం చింతిరియాల ర్యాంపు వేదికగా గత వారం రోజులుగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రేయింబవళ్లు ఇసుకను తరలిస్తున్నాయి.



## ఏప్రిల్‌లో రెండో విడత

# ఇందిరమ్మ ఇళ్లు



### ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

### అభివృద్ధికి చిరునామా ఏదులాపురం

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు.

03

ఖమ్మం,మహా



06

## ఎర్రజెండా ప్రజల అండ..!

ఖమ్మంలో జనవరి18 వ తేదీన జరగబోయేటువంటి భారీ బహిరంగ సభకు పినపాక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున కదలి రావాలి. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి శాబీర్ పాషా మాట్లాడుతూ..రానున్న రోజుల్లో ప్రజల పక్షన పనిచేయడానికి మరింత మద్దతు ఇక్కడ ప్రజల మద్దతు కావాలని మద్దదు కోరటం జరిగింది.



02

## అశ్వారావుపేట అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఖమ్మంలో జనవరి18 వ తేదీన జరగబోయేటువంటి భారీ బహిరంగ సభకు పినపాక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున కదలి రావాలి. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి శాబీర్ పాషా మాట్లాడుతూ..రానున్న రోజుల్లో ప్రజల పక్షన పనిచేయడానికి మరింత మద్దతు ఇక్కడ ప్రజల మద్దతు కావాలని మద్దదు కోరటం జరిగింది.



04

## నిధులు నేరుగా పంచాయతీలకే

రాష్ట్ర శాసనసభలో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ మాట్లాడారు. ఈ బిల్లు గ్రామ స్వరాజ్యానికి బలం చేకూర్చి, గ్రామీణాభివృద్ధికి స్పష్టమైన దిశను చూపుతుందని తెలిపారు.



# అశ్వారావుపేట అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

**అశ్వారావుపేట, జనవరి 4, మహా:** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల తరపున శాసన సభ్యుడు జారె ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శాసనసభ భవనంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. అశ్వారావుపేట వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులు సాగునీరు, గిట్టుబాటు ధరలు, విత్తనాలుఉఎరువుల సరఫరా, పంటల బీమా వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని జారె ఆదినారాయణ వివరించారు. రైతు సంక్షమ పథకాలను చివరి రైతు వరకు చేరేలా చూడాలని కోరారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని ఆయన తెలిపారు. త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, గ్రామాల మధ్య రహదారులు, బస్సు రవాణా, విద్యుత్ సరఫరా స్థిరత్వం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే గ్రామీణ ఆసుపత్రుల్లో సిబ్బంది నియామకాలు, వైద్య పరికరాల విస్తరణ అవసరమని చెప్పారు. విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల భవనాలు, డిజిటల్ సదుపాయాలు, స్కాలర్ షిప్‌లు, హాస్టల్ వసతులను మెరుగుపరచాలని, యువతకు నైపుణ్యా భివృద్ధి కేంద్రాలు, స్వయం ఉపాధి పథకాలు మరింత ప్రభావ వంతంగా అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. మహిళలు, గిరిజను లు, దళితులు, వెనుకబడిన వర్గాల సంక్షమ కార్యక్రమాలు అర్హులం దరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షమమే ప్రభుత్వా నికి ప్రధాన ధ్యేయమని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా అభివృద్ధి చేసే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అశ్వారావుపేట అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, ప్రజలకు మేలు చేసే పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# బాధిత కుటుంబానికిల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వితరణ

**పినపాక(కరకగూడెం):** బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. తాటిగూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పూనెం కృష్ణారావు దశ దిన కర్మల సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ 25 కేజీల బియ్యం అలాగే గ్రామ కమిటీ తరపున 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మానవత్వమే రాజకీయానికి మూలం అని, కష్ట కాలంలో ఒకరికొకరు తోడుగా ఉండటం సమాజ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలోకరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత,తాటిగుడెం ఉప సర్పంచ్ గాందర్ల రామనాథం,గ్రామ కమిటీ సభ్యులు పూనం శ్యాం కుమారి, గొగ్గలి కృష్ణ,చందా శ్యామ్, గోగు సాయి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెనెజులాపై అమెరికా దాడి దురాహంకార చర్య



**పినపాక, మహా:** వెనిజువేలపై అమెరికా దాడి దురాహంకార చర్య అని, ఇది అంతర్జాతీయ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమే అని, వెనిజువేలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో, అతని భార్యను అమెరికా బంధించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నచ్చని దేశాలను నయానో, భయానో లొంగదీసుకోవడం, మాట వినకపోతే ఆయా దేశాల అధినేతలను శిక్షంచడం అమెరికాకు పరిపాటిగా మారిందన్నారు. 1989 లో లాటిన్ అమెరికా దేశమైన పనామా పై అమెరికా సైన్యం దండయాత్ర చేసి ఆ దేశ పాలకుడు మాన్యల్ నోరిగాను గద్దె దింపి శిక్షంచిందన్నారు. 2003 లో ఇరాక్ పై యుద్ధం చేసి సద్దాం హుస్సేన్ ని బంధించి, శిక్షంచిందన్నారు. ఇప్పుడు వెనిజువేలపై దాడి చేసి ఆదేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను అతను భార్యను బంధించిందన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఒక దేశం మరో సార్వభౌమ దేశం పై దాడి చేసి ఆ దేశాధినేతను భార్య సమేతంగా ఎత్తుకెళ్లడం అంతర్జాతీయ చట్టాలను, సంప్రదాయాలను, పద్ధతులను తుంగలో తొక్కడమే అన్నారు. ఒక సార్వభౌమ దేశంపై ఏకపక్షంగా దాడులు చేసే అధికారం అమెరికాకు ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు

# ప్రభుత్వ సంక్షమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

**జూలూరుపాడు, మహా:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని పలు వసతి గృహాలను ఏఐఎస్ఎఫ్ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల సమస్యలను పరిష్కరించడంలో ఇఫలమైందని ఆరోపించారు. వసతి గృహాలను సందర్శించినప్పుడు విద్యార్థులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా మండల పరిధి పడమట నర్సాపురం గ్రామంలోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాలకు నలువైపులా ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేటికీ సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రహరీ లేకపోవడం వలన విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని, దానివలన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయంపై తక్షణమే అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు అనిల్ కుమార్, సాయి తేజ, మండల నాయకులు హేమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్‌రెడ్డి

**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 10 న సూర్యాపేట లో జరిగే మహాసభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు లో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు. రూ.30 వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యన్ కార్యచరణ ను రూపొందించేందుకు 10 వ తేదిన సూర్యాపేట లో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు. తెలిపారు. కావునా సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, మోహన్ బైరాగి, మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, మందాడి వెంకటేశ్వర్లు, వడ్డె జగన్, కోయ వెంకటనారాయణ, కాకామాను మల్లిఖార్జున్, ఏపూరి స్వామి, కర్లపూడి కోటయ్యా, ధనమూర్తి, కూరపాటి కృష్ణమూర్తి, తోట వెంకన్న, రామనాథం, అంబటి వెంకటేశ్వర్లు, భాస్కర్ రావు,జీ.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడిది భారత కమ్యూనిస్ట్ పార్టీ

**నెలకొండపల్లి జనవరి 4 మహా:** ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడిది భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సిపిఐ శతవసంతాల ముగింపు భారీ బహిరంగ సభ జనవరి 18న ఖమ్మం లో జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతా ఆదివారం నేలకొండపల్లి మండలం కు చేరుకుంది. మండల కేంద్రము లో మరియు ముఠాపురం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు.... స్వాతంత్రం ఉద్యమం నుండి ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. భారతదేశంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతాల ముగింపు సభ ఖమ్మం లో నిర్వహించుకోవడం మనకు గర్వకారణం అని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి ఫాసిస్టు బిజేపి పాలనకు వ్యతిరేకంగా పోరాటాం చేయాలన్నారు.40 దేశాల నుంచి ప్రజాప్రతినిధులు మన దేశంలో అని రాష్ట్రల నుంచి సిపిఐ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరవుతారు అని తెలిపారు. ఈ భారీ బహిరంగసభ కు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, కర్నాటి భాను ప్రసాద్, సీతామహాలక్ష్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండలం కార్యవర్గ సభ్యులు బాగం నరసింహ రావు, కౌన్సిల్ సభ్యులు తాళ్లూరి శ్రీమతి, గుగులోతు కాంతమ్మ, బానోతు బాలాజీ, మూడు శ్రీను, గుగులోతు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.







# ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

## ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,మహా:** గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లు బొమ్మలు చూపి కాలక్షపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

### మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

### సంక్షమంలో సరికొత్త అధ్యాయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

### అభివృద్ధికి చిరునామా ఏదులాపురం

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

### ప్రజల దీవెనలే మా బలం

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు నేరుగా పంచాయతీలకే

## అసెంబ్లీలో సవరణ ప్రాముఖ్యత వివరించిన జారె ఆదినారాయణ

- పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం గ్రామ స్వరాజ్య లక్ష్యం
- పంచాయతీలకు నేరుగా నిధుల ప్రవాహం బలపడనుంది
- సర్పంచులు, వార్డు సభ్యుల భాగస్వామ్యం పెరగనుంది
- అవినీతి రహిత, పారదర్శక గ్రామ పాలనకు దోహదం
- గిరిజనఉదూర గ్రామాల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి

**అశ్వారావుపేట, జనవరి 4, మహా :** రాష్ట్ర శాసనసభలో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ మాట్లాడారు. ఈ బిల్లు గ్రామ స్వరాజ్యానికి బలం చేకూర్చి, గ్రామీణాభివృద్ధికి స్పష్టమైన దిశను చూపుతుందని తెలిపారు. పంచాయతీలకు నేరుగా నిధుల ప్రవాహం బలపడటం వల్ల స్థానిక స్థాయిలో నిర్ణయాలు త్వరగా తీసుకునే అవకాశం లభిస్తుందని, దాంతో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అభిప్రాయపడ్డారు. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల భాగస్వామ్యం పెరగడం ద్వారా పథకాల అమలు మరింత ఫలితాలిచ్చేలా మారుతుందని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలు, దూర ప్రాంతాల్లో త్రాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు మెరుగుపడేలా పంచాయతీరాజ్ వ్యవస్థతో సమన్వయం అవసరమని సూచించారు. అవినీతి రహిత, పారదర్శక పాలన కోసం పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం చేయాలని కోరారు. పంచాయతీలు బలపడితే గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు వేగంగా చేరే అవకాశం ఉందని తెలిపారు. ఆయన ప్రసంగానికి సభలో పలువురు సభ్యులు మద్దతు వ్యక్తం చేశారు.



### పారదర్శక పాలనకు దారి

సవరణ బిల్లుతో గ్రామ స్థాయిలో తీసుకునే నిర్ణయాలు బహిరంగంగా నమోదవుతాయి. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. నిధుల వినియోగం, పనుల కేటాయింపు, పథకాల అమలుపై స్పష్టమైన లెక్కలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో అవినీతి అవకాశాలు తగ్గేందుకు, బాధ్యతాయుత పరిపాలనకు పునాది పడనుంది.

### దూర గ్రామాలకు నూతన ఆశ

గిరిజనఉఅటవీ ప్రాంతాల్లో రహదారులు, త్రాగునీరు, ఆరోగ్యం, విద్యల వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు ఈ బిల్లు దోహదం చేయనుందని భావిస్తున్నారు. స్థానిక పరిస్థితులకు తగ్గట్టుగా పథకాలు రూపొందించి, నిధులను నేరుగా పంచాయతీలకు కేటాయించడం వల్ల పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. దీంతో గ్రామాల జీవన ప్రమాణాలు క్రమంగా మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపు మేరకు

## జడ్పీ సెంటర్ నందు శాంతియుతంగా నిరసన



**ఖమ్మం,మహా :** ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపుమేరకు జనవరి 4వ తారీఖు 2026 సంవత్సరము నుండి ప్రతినెల నాలుగో తారీఖు నాడు అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలులేసి శాంతియుతంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై జరుగుతున్న దాడులు , అత్యాచారాలు అవమానాలు పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని ప్రజల్లో మార్పు తీసుకుని రావాలని ఒక కార్యచరణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు . దీంట్లో భాగంగా ఖమ్మం జడ్పీ సెంటర్ నందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు జిల్లా విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్టె గురుమూర్తి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు . ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు సకాలంలో మంజూరు చేసి ఉపాధి కల్పనకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు . అలాగే బీసీలకు 42% రిజర్వేషన్ను అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో దళిత సంక్షమ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకరికంటి సంజీవరావు , తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పంది రాజు గౌడ్ , సంఘ యువజన అధ్యక్షులు ఆదామ్ , వి. వెంకటాయపాలెం వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అమరవరపు దుర్గారావు , కావేటి రాజేష్ , కత్తి విజయ భాస్కర్ తదితరులు ముఖ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంకు మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

**పినపాక ,మహా:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారని దానికి కారణం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన అభివృద్ధి అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిటిపిఎస్ తీసుకొని వచ్చి వందల మంది జీవితాల్లో ఉద్యోగాల పేరిట వెలుగులు నింపారన్నారు. ఏజెన్సీలో అనేక కళాశాలలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన కృషి మరువలేనిది అన్నారు. అలాగే పినపాక మండలం గోపాలరావుపేటలో 200 కోట్లతో పాఠశాలను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే పాయం కృషి మరువలేనిది అన్నారు. అలాగే ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేసిన ఘనత పాయం వెంకటేశ్వర్లు దే అన్నారు. కావున పార్టీ కోసం కష్టపడే పాయం వెంకటేశ్వర్లకు క్యాబినెట్లో మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆయనకు మంత్రి పదవి వస్తే నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీను, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు బోడా రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని చీమ్నతండాలో ఇటీవల మృతి చెందిన లాలు కుటుంబానికి పాతకమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు, రైతు బంధు మండల మాజీ కన్వీనర్ గుగులోతు శ్రీను లు 100కేజీల బియ్యం వితరణ చేశారు. బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన భూక్యా రవి రూ. వేయి, యూత్ ఫోర్స్ సైన్యం రూ.3వేలు నగదును సర్పంచ్ తేజావత్ బాబురావు గారి చేతుల మీదుగా అందించారు. గ్రామంలో అపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి ముందుకు వచ్చిన యువతను సర్పంచ్, రైతు బంధు మాజీ కన్వీనర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ సైన్యం సభ్యులు బానోత్ శ్రావణ్, పొదిల నరేష్, భూక్య నందు, బాదావత్ లక్ష్మణ్, తేజావత్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు గుగులోతు రాజేష్, గుగులోతు కోటేష్, గుగులోతు బాలు, గుగులోతు మంగ్య, గుగులోతు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా బకాయిలపై సర్కార్ ఉక్కుపాదం

- కట్టకపోతే ఆస్తులు జప్తు!
- స్త్రీనిధి రుణ బకాయిలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం
- వసూళ్ల కోసం రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు ఉత్తర్వులు
- అప్పు కట్టని వారి ఆస్తులు జప్తు చేసి వేలం వేసే అధికారం
- సభ్యురాలు కట్టకపోతే గ్రూప్‌లోని అందరిపైనా భారం
- సోషల్ మీడియా గ్రూపులను వైరల్‌గా మెసేజ్‌లు





**ఖమ్మం,మహా:** తెలంగాణలో డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా ꞉స్త్రీనిధి꞉ ద్వారా రుణాలు పొంది, నెలవారీ వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ꞉రెవెన్యూ రికవరీ చట్టాన్ని꞉ అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏమిటీ రెవెన్యూ రికవరీ: చట్టం?

ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది. ఇళ్లు, భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జగిత్యాల జిల్లాలో తీవ్రమైన పరిస్థితి

ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 475 కోట్ల రుణాలు అందించింది. చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. అయితే, జిల్లాలో వసూలు కావాల్సిన రూ. 101 కోట్లకు గాను కేవలం రూ. 78 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దాదాపు రూ. 23 కోట్లు మొండి బకాయిలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

## ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులు!

ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.




## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


**కారేపల్లి, మహా :** తెలంగాణ గురుకులంలలో 2026-27 విద్యాసంవత్సరానికి 5,6,7,8,9 తరగతులలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభమైనాయని సింగరేణి గిరిజన సంక్షమ గురుకుల ప్రిన్సిపాల్ జీ.హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఈనెల 21వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు ,అభ్యర్థి సంతకం ,ఆధార్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రం, వికలాంగుడైతే సంబంధిత ధృవీకరణ పత్రం మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా పొందుపరచాలని తెలియజేశారు. వివరాలకు సమీపంలోని గురుకులం పాఠశాలకు సంప్రదించాలని కోరారు.

## సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుడికి ప్రమాదం



**బూర్గంపహాడ్ మహా:** దురదృష్టవశాత్తు ఐటిసి పిఎస్పీడీ పేపర్ పరిశ్రమలో వన్ ఎ రివైండింగ్లో బత్తుల కిషోర్ చేయిపడి నుజ్జు నుజ్జు అయింది గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబాన్ని ఐటిసి యజమానం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. పరిశ్రమలో పనిచేస్తున్నప్పుడు సేఫ్టీ అత్యంత ముఖ్యమైనదిగా చూడాలని దానికోసం ఉన్నత అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా చేయడం ద్వారా ఇటువంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు. రోజురోజుకి టెక్నాలజీ పెరుగుతూ అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూడా కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందుబాటులోకి తీసుకురాక పోవడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పర్మినెంట్ ఉద్యోగులతో చేయించాల్సిన పని నీ కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టి చాకిరి చేపిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే కాకుండా వారి ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా పని భారాన్ని పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైన రాబోయే కాలంలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలను కాపాడటం కోసం అధునాతన సేఫ్టీ పరికరాలు ఉపయోగించాలని మరియు రెగ్యులర్ ఉద్యోగంతో పాటు సమాన పనికి సమాన వేతనాలు అందించడానికి యజమాన్యం కృషి చేయాలని కోరారు. గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడికి అండగా ఐటీసీ యాజమాన్యం ఉండాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గాయపడ్డ కార్మికుడ్ని పరామర్శించిన నాయకులు




**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి లో కాంట్రాక్టు కార్మికుడు బత్తుల కిషోర్ ప్రమాదవశాత్తు పేపర్ మిషన్ లో రివైండర్లో చేయి పడి గాయపడిన విషయంలో కార్మికుడిని పరామర్శించిన సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, టి ఎన్ టి యు సి యూనియన్ లీడర్ కనకమెడల హరిప్రసాద్, ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్, టిడిపి, పార్టీల ముఖ్య నాయకులు ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా తెలుసుకొని ఐటిసి వారు పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు అందించాలని వారు డిమాండ్ చేశారు





# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ

**ఖమ్మం,మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.

# ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ ప్రవీణ్

**కారేపల్లి, మహా:** అప్పాయిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని, అవకాశాన్ని బట్టి నిధులను కేటాయించాలని సర్పంచ్ దండు ప్రవీణ్ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ను కోరారు.ఆదివారం గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరుడు సపావట్ నాగులు నాయక్,కాంగ్రెస్ నాయకులు భూక్య కస్నా, గుగులోత్ లచ్చిరాం, పాల్తియ శివాజీ,రాములు,లక్ష్మణ్,కన్నం శ్రీను, రాందాస్ పాల్గొన్నారు.






# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం..

**తల్లాడ, మహా:** సమాజంలో ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. సత్తుపల్లి ఏసిపి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం తల్లాడ పట్టణంలో వాహనదారులకు హెల్మెట్ ధరించటంపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తల్లాడ పట్టణంలోని ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి అవగాహన కల్పనలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వాహనదారులు ర్యాలీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 వెంకటేష్, కానిస్టేబుల్స్, రాజకీయ నాయకులు యువకులు పాల్గొన్నారు.



# ఎర్రజెండా ప్రజల అండ..!

## జనవరి18 న జరగబోయే ఖమ్మం భారీ బహిరంగ సభకుపెద్ద ఎత్తున కదలి రావాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**పినపాక, మహా:** ఖమ్మంలో జనవరి18 వ తేదీన జరగబోయేటువంటి భారీ బహిరంగ సభకు పినపాక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున కదలి రావాలి. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి శాబీర్ పాషా మాట్లాడుతూ..రానున్న రోజుల్లో ప్రజల పక్షన పనిచేయడానికి మరింత మద్దతు ఇక్కడ ప్రజల మద్దతు కావాలని మద్దదు కోరటం జరిగింది.నిన్న చర్ల నుండి జరిగినటువంటి ప్రచార యాత్ర ఈరోజు పినపాక మండలానికి చేరుతుందని, ఈ పినపాక మండల ప్రాంతానికి మ్యూనిస్టు పార్టీకి 60 సంవత్సరాల అనుబంధం ఉందని,ఈ ప్రాంతంలో అనేకమంది అమర జీవులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఇవాళ రెండు మండలాలు మారిన పినపాక,కరకగూడెం ల్లో గిరిజనులకు, గిరిజనేతరుల ప్రజలకు రైతాంగానికి, పేదలకు ఎర్రజెండా నిలబడింది. కొన్ని వందల గ్రామాల నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని,వేల,లక్ష ఎకరాల పేదలకు పోడు భూములు కానీ అటవీ భూములు, ప్రభుత్వ భూములు పంచి పినపాక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు భూములను సాధించిన చరిత్రని కొనియాడారు. మారుమూల గ్రామాలలో కరెంట్,రోడ్లు అదేవిధంగా సాగునీటి సౌకర్యాలు అనేక చెక్ డ్యాములు,రిజర్వాయర్లు నిర్మించి సస్యశ్యామైనటుబంటి ప్రాంతంగా ఈ ప్రాంతం నిలబెట్టడంలో ఎర్రజెండాది ప్రధానమైన పాత్రని,భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు సాగుతున్న బాధితులకు అండగా ఎర్రజెండా అనేక ప్రయత్నాలు చేసిందని గుర్తు చేశారు.అనేక కేసులను కూడా ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ జనం పక్షన నిలబడి పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. సిపిఐ ఆవిర్భవించిన తర్వాతనే ఈ దేశ జాతీయోద్యమ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగంగా నిలబడిందని, మన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడానికి సాగిన రైతాంగ సాహిద పోరాటానికి ఎర్రజెండా సిపిఐ నాయకత్వం వహించింది. దున్నే వాడికి భూమి కావాలని నిదానంతో ఈ దేశంలో కోటానకోట్లాది ఎకరాల భూమిని పేదల చేతికి అందించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే అని తెలియజేశారు.పదవులు ఉన్నా లేకపోయినా అధికారం ఉన్న,లేకున్నా ప్రజల పక్షన నిలబడేది మాత్రం ఎర్రజెండాని గుర్తు చేశారు.పక్కనే ఉన్నటువంటి బిటిపిఎస్ నిర్మాణానికి సహకరించిందని ఇవాళ 400 వందల మంది కార్మికుల పర్మినెంట్ గా పనిచేస్తున్నారంటే భారత కమ్యూనిస్టు పార్టీ చలువుతో తప్ప మరొకటికాదని అమరజీవి అయోధ్య నాటి రాష్ట్రపతి నాయకత్వం అందరి నాయకత్వంలో పోరాడాడి నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత బిటిపిఎస్



యాజమాన్యానికి ఉందని, పక్కనే ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్ ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టుతో సాగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోసిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబిర్ బాషా గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు గారు నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి గారు,జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మ కుమారి,జిల్లా సమితి సభ్యులు గడ్డ మనోహర చారి,పత్తిపాటి నాగేశ్వరావు, మండల కార్యదర్శి పద్మనాభ రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి కుమార్,మాజీ సర్పంచ్ వర్సా నరసింహారావు,మండల కార్యవర్గ సభ్యులు గురజాల సుబ్రహ్మణ్యం, పొనగంటిపురుషోత్తం, తంగళ్ళపల్లి ఎంకన్న, కొప్పుల రవణ,బొగ్గం ధర్మారావు,కారం రమేష్ ,బగ్గం దుర్గ ,బత్తుల అనిల్ రెడ్డి ,మోడెం గణేష్ యాతల కాసు, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
5-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక




# ఇసుక.. మనదే ఇదంతా

- ఆపేదెవరంటూ యధేచ్ఛగా అక్రమ రవాణా
- అశ్వాపురం మండలంలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- గోదావరిని.. వాగులను చెరబడుతున్న అక్రమార్కులు
- చింతిరియాల ర్యాంపు వద్ద రేయింబవళ్లు ట్రాక్టర్ల హల్చల్
- దుమ్ము ధూళితో గ్రామస్థుల నరకయాతన

**భద్రాద్రి బ్యూరో (అశ్వాపురం):** మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ అశ్వాపురం మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. యథేచ్ఛగా ఇసుకదందా సాగుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడంపై విస్మయం వ్యక్తమవుతోంది. భద్రాద్రి జిల్లాలోని అశ్వాపురం మండలంలో ఇసుక అక్రమ రవాణా పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. అశ్వాపురం మండలం చింతిరియాల ర్యాంపు వేదికగా గత వారం రోజులుగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రేయింబవళ్లు ఇసుకను తరలిస్తున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా బహిరంగంగానే ఈ దందా సాగుతున్నా, అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చింతిరియాల గ్రామం మీదుగా నిరంతరాయంగా సాగుతున్న ట్రాక్టర్ల రాకపోకల వల్ల భారీగా దుమ్ము ధూళి రేగుతోంది. ఈ ధూళి ఇళ్లలోకి చేరుతుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ప్రధాన రహదారిపై నడవాలన్నా, ఇంటి బయటకు రావాలన్నా గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. కళ్లెదుటే అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఃచేతివాటంః ఉందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వారానికి పైగా అక్రమ దందా సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చింతిరియాల ర్యాంపు వద్ద జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.






# కేటీఆర్ సభను జయప్రదం చేయాలి

**కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా :** ఈ నెల 7న భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమా నికి హాజరవుతున్న కేటీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మనం అనుకున్న దానికంటే ఎక్కువగానే సర్పంచులుగా గెలుచుకున్నా మని అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ మాలో వర్గ పోరు వల్లే మాకు తక్కువ స్థానాలు వచ్చాయని ప్రచారం చేసుకుంటున్నారని అది ముమ్మాటికి అసత్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రతి గ్రామంలో కార్యకర్తలు బలమైన కేడర్ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ అయినందున 60 డివిజన్లు మనమే సొంతం చేసుకోవాలని అన్నారు. ఈ సన్నాహక సమావే శంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు హరిప్రియ, భద్రాచలం ఇంచార్జ్ మానే రామకృష్ణ. రావులపల్లి రాంప్రసాద్. మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సింధు తపస్వి, మాజీ ఎంపీపీ శాంతి, అన్వర్ పాషా ఉద్యమకారులు పాల్గొన్నారు.